# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 13 సెప్టెంబరు, 2026 | పేజీలు :08


## ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాల ఏర్పాట్ల పరిశీలన



వివరాలు మెయిన్‌లో...

## పారదర్శకంగా, వేగవంతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కనకదుర్గ కాలనీ, వడ్డేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సుధానగర్ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ కానీ అనామాలు ఇస్ జాబితాలో ఉన్న ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన విచారణ కేంద్రాలను, కొత్తగా ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు చేపట్టిన స్పెషల్ క్యాంపెన్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రక్రియ అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులను ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే అందించాలని బీఎల్ఓలకు సూచించారు. సెలవు రోజుల్లో ఉద్యోగులు, వ్యాపారులు సాధారణంగా తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండే అవకాశం ఉన్నందున, బీఎల్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లు ధ్రువీకరణ పత్రాలు సమర్పించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నచిన్న లోపాలు లేదా వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న సందర్భాల్లో సంబంధిత ధ్రువీకరణ పత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేసి, నిబంధనల ప్రకారం విచారణ (హియరింగ్) ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎఇఆర్ఒలు, బిఎల్ఒలు యాప్ ద్వారా నిర్వహిస్తున్న డాక్యుమెంట్ అప్‌లోడ్, హియరింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు.వరంగల్ పశ్చిమ ఇఆర్ఒ, హనుమకొండ ఆర్‌డిఒ వెంకటేష్, హనుమకొండ ఎఇఆర్ఒ, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, బిఎల్ఒలు, ఎన్నికల సిబ్బంది, పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వే పనులు పరిశీలన

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఖిలా వరంగల్ లోని స్తంభంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం క్షేత్రస్తాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటల్ సర్వేలో భాగంగా చేపడుతున్న భూముల వివరాల నమోదు, మ్యాప్‌లోని వివరాలకు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహిస్తూ, భూముల వివరాలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మ్యాప్ వివరాలు, క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని నిశితంగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా సర్వే ప్రక్రియను సమన్వయంతో పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో వరంగల్ ఆర్‌డిఓ సుమ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్‌రావు, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, స్తంభంపల్లి గ్రామ రైతులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎల్‌నినో ప్రభావం...కరెంటు కష్టాలు.!

### నీరులేక ఎండిపోతున్న వరి పంట



**ప్రజాపక్షం / నిజాంపేట్ :** ఎలినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో పాటు విద్యుత్ అంతరాయాలు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నిజాంపేట్ మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలు నీరులేక బీటలు వారుతున్నాయి. వర్షాలు కురవక చెరువులు, కుంటల్లో నీటిమట్టం తగ్గిపోవడంతో బోర్లలోనూ నీరు తగ్గింది. దీనికి తోడు కరెంటు సరఫరాలో అంతరాయంతో పంటలకు నీరు అందించలేక రైతులు ఆందోళన చెందుతున్నారు.నస్కల్ గ్రామానికి చెందిన రైతు కొమ్మట ఎల్లయ్య తన మూడెకరాల్లో సాగు చేసిన వరి పంట నీరందక ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పంటను కాపాడేందుకు చర్యలు తీసుకుని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### డిసెంబర్ 31 వరకు అవకాశం ఇవ్వండి..

## బియ్యం మొత్తం ఇస్తాం

* రైస్‌మిల్లర్లను ఫిజికల్ వేరిఫికేషన్ పేరిట వేధించటం తగదు
* మిల్లర్లపై కక్ష తీర్చుకోవలంటే జైలుకు పంపండి..తాము సిద్ధంగా ఉన్నాం
* తప్పుచేసిన మిల్లర్లపై చర్యలు తీసుకోండి.. ప్రభుత్వానికి సహాకరిస్తాం
* రాష్ట్ర రైస్‌మిల్లర్స్ డీలర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు గంప నాగేందర్,మోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఫిజికల్ వెరిఫికేషన్ పేరిట మిల్లర్ల లను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని తెలంగాణ రైస్ మిల్లర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డె మోహన్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన సమావేశానికి సిద్దిపేట రూరల్ బాయిల్డ్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిల్లర్లకు 9 కోట్ల 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించినట్లు తెలిపారు. అందు లో 9 కోట్ల 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలిపారు. కేవలం 10లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యం మాత్రమే ఇవ్వాలన్నారు. డిసెంబర్ 31వరకు అవకాశం ఇస్తే బియ్యం మొత్తం ప్రభుత్వానికి అప్పగిస్తామని వారు కోరారు. అధికారులు అవలంభిస్తున్న విధానాలకు బాధగా రైస్‌మిల్లులను బంద్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం రైస్‌మిల్లులను ఫిజికల్‌గా తనిఖీలు చేపడుతూ మిల్లర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. డిసెంబర్ 31వరకు ప్రభుత్వం అవకాశం ఇస్తే తమ వద్ద ధాన్యాన్ని మొత్తం అప్పగించి తర్వాతనే కొత్త ధాన్యా న్ని కొనుగోలు చేస్తామన్నారు. 1.25 శాతం మేర మిల్లర్లు ప్రభుత్వానికి సిఎంఆర్ బకాయి ఉన్నట్లు తెలిపారు. 2 శాతం మంది మిల్లర్ల లను దుష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి సిఎంఆర్ అప్పగించిన 98 శాతం మిల్లర్లలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు రైస్ మిల్లర్ అసోషియేషన్ పూర్తి సహకారం అందించడంతో పాటుగా వారిని సంఘం నుంచి వారిని బహిష్కరిస్తామని వెల్లడించారు.గత మూడేండ్లుగా ఎఫ్‌సిఐ వారు స్థలం చూపెట్టకపోవటం వల్ల బియ్యాన్ని సకాలంలో డెలివరీ చేయలేకపోయినట్లు తెలిపారు. దీంతో తమను డిపాల్టర్లుగా చిత్రీకరించి 25శాతం నుండి పెనాల్టీ 12శాతం వడ్డీ విధించటం సరికాదన్నారు. 2025–26 రబీ సీజన్‌కు సంబంధించి బాయిల్డ్ రైస్ వద్దు, రా రైస్ మాత్రమే ఇవ్వాలని వత్తిడి చేయటం సరికాదన్నారు. ఆ వడ్లను రా రైస్‌గా మారిస్తే పెద్ద మొత్తంలో బియ్యం రావన్నారు. ప్రభుత్వం సుమారు 900 కోట్ల మిల్లింగ్ చార్జీలు,రవాణా, ఇతర చార్జీలు చెల్లించకపోవటం వల్ల మిల్లర్లు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిపారు. నాణ్యత లేని ధాన్యం దిగుమతి చేయడం ద్వారా ప్రతి సీజన్ లో మిల్లర్లు 1 నుంచి 2 ఏసీకేల చొప్పున నష్ట పోతున్నట్లు తెలిపారు. నష్ట పోయిన మిల్లర్ల ను ప్రభుత్వ ఆదుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మిల్లర్లు వద్ద నిలువ ఉన్న 75 లక్షల మెట్రిక్ టన్నులకు వరి ధాన్యానికి సంబంధించి 51 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ప్రభుత్వానికి డిసెంబర్ 31 వరకు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎంఆర్ అప్పగించిన తర్వాతనే వచ్చే సీజన్ కు సంబంధించిన ధాన్యం దిగుమతి చేయాలని సూచించారు. ఎఫ్‌సిఐ కఠినమైన నిబంధనలను కొంతమేరకు సడలించాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఎస్ఓపి యాప్ తెచ్చిందని, అధికారులు రైస్‌మిల్లులకు వచ్చి ధాన్యాన్ని లెక్కించి ఈఆప్‌లోనే అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు. తమ సమస్యలను పరిష్కారించాలని బంద్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రైస్ మిల్లర్ అసోషియేషన్ రాష్ట్ర కోశాధికారి చంద్ర పాల్, ఎలక్షన్ కన్వీనర్ జుగల్ కిషోర్, సిద్దిపేట రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి చంద్రశేఖర్, కొండగట్టు రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, ప్రతినిధులు సుధకర్ రావు, కాచం కాశీనాథం,నారాయణ, మధు, బచ్చు రాము, శివకుమార్, కూర వేణు, వెంకన్న, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లగడ్డలో మత సామరస్యానికి సరికొత్త సందేశం

**ప్రజాపక్షం/జనగామటౌన్:** పండుగ ఏదైనా, ఆనందం అందరిదీ అని చాటిచెబుతున్నారు. గుండ్లగడ్డ కాలనీ వాసులు. గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం చందాలు సేకరిస్తుండగా ముస్లీం సోదరులు స్వయంగా ముందుకొస్తూ విరాళాలు అందిసూ సహకరిస్తున్నారు. చందా పుస్తకంలో తమ చేతులతోనే వివరాలు రాస్తూ ఉత్సవాలలో భాగస్వాములవుతున్నారు. ఇదే విధంగా ముస్లీంల పండుగల సమయంలో హిందు సోదరులు సహకరిస్తున్నారు. మతాలకు అతీతంగా ఒకరి పండుగలలో మరొకరు భాగస్వామలవుతూ గుండ్లగడ్డ వాసులు సోదరభావం, మత సామరస్యానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## నవోదయ ప్రవేశాలకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జవహర్ నవోదయ విద్యాలయాలలో 202728 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతులలో ఖాళీ సీట్ల భర్తీకి లేటరల్ ఎంట్రీ సెలక్షన్ టెస్ట్ 2027 ద్వారా ప్రవేశాలు కల్పించనున్నట్లు జవహర్ నవోదయ విద్యాలయం మామునూర్, వరంగల్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 9వ తరగతి ప్రవేశానికి 202627లో 8వ తరగతి, 11వ తరగతికి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఎంపిక పరీక్ష 2027 ఏప్రిల్ 10న నిర్వహించనున్నారు. గ్రామీణ విద్యార్థులకు 75శాతం, పట్టణ విద్యార్థులకు 25 శాతం సీట్లు కెటాయించడం జరుగుతుందన్నారు.

## ఎస్‌సి హాస్టల్ విద్యార్థినులకు షీ టీమ్ అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ ఎస్సీ హాస్టల్ ధర్మకంచ బాలికలకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ లలిత ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ప్రియాంక విద్యార్థినులకు భద్రతా చర్యలు, అత్యవసర నంబర్లు, సైబర్ వేధింపులపై అవగాహన కల్పించారు. సమస్యలపై ధైర్యంగా ఎదుర్కొని పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## గ్యాస్ ఏజెన్సీ తరలింపునకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ఆందోళన

### మహాదేవపూర్ మండలకేంద్రంలో ధర్నా

**ప్రజాపక్షం/మహాదేవపూర్;** మండలకేంద్రంలో ఏళ్లుగా సేవలందిస్తున్న గ్యాస్ ఏజెన్సీని ఇక్కడి నుండి జిల్లా కేంద్రానికి తరలించడంపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఏజెన్సీ తరలింపును నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,మహిళా నాయకురాలు కేదారి గీతాబాయి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్న గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలించడం వల్ల సామాన్య,మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గ్యాస్ ఏజెన్సీ తరలింపుపై పూర్తి బాధ్యత వహిస్తూ వెంటనే దానిని మహాదేవపూర్ మండల కేంద్రంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని,బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత సమయంలోనే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలి,డెలివరీ పేరిట సామాన్యుల నుంచి జరుగుతున్న అదనపు వసూళ్లను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేసారు.వెంటనే గ్యాస్ ఏజెన్సీని వెంటనే యదావిధిగా ఏర్పాటు చేయకపోతే ప్రజలను సమీకరించి ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పోత వెంకట స్వామి,వెన్నంపెల్లి మహేస్,అలీం ఖాన్,కూరతోట రాకేష్,కలికోట దేవేందర్,సుంకె మధు,తోట సుదాకర్,మహిళా నాయకురాలు కేదారి గీతాబాయి,అన్నమనేని అరుణ,ఓడేటి స్వప్న, దుర్గం పోచం,శ్రీపతి అర్జున్,తోట మనోజ్,నర్సేన కృష్ణమూర్తి,ఇస్తియాఖ్,అన్వర్ ఖాన్,పెండ్యాల నర్సింహాస్వామి,పోత మొగిలి,అక్రమ్,కృష్ణ,సారయ్య,కడారి రమేష్,శీలం లక్ష్మణ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం




**ప్రజాపక్షం/ నర్సంపేట:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, పేద విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్తా నాగరాజు విమర్శించారు. శనివారం నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రెండేళ్లుగా పెండింగ్ లో ఉండడం వల్ల బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కాలేజీలకు బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తూ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయన్నారు. ఇంతటి కీలకమైన అంశంపై అసెంబ్లీలో కనీసం చర్చించకపోవడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా హాస్టల్లో చదువుకునే పేద పిల్లలకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచకపోవడం దారుణమని, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నా పదేళ్ల క్రితం ఉన్న తక్కువ చార్జీలే ఇప్పటికీ ఇస్తుండడం వల్ల విద్యార్థులు సరైన భోజనం కూడా లేక అల్లాడుతున్నారని, వెంటనే హాస్టల్ చార్జీలను రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. , అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, హాస్టల్స్, కెజిబివిలలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి, బన్నీ పాల్గొన్నారు.

## యువత రాజకీయ ప్రలోభాలకు దూరంగా ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ ఆర్‌టిఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి

**ప్రజాపక్షం/మంగపేట :** రాజకీయ ప్రేరేపణలతో ప్రలోబాలకు యువత దూరంగా ఉండాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ ఆర్టీఐ చైర్మన్ బండ జగన్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగపేట మండలంలోని ఏటూరునాగారం నుంచి బ్రాహ్మణపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారి దెబ్బతిన్న విషయం అందరికీ తెలిసిందే.ఈ రహదారి అభివృద్ధిపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మంగపేట మండల కేంద్రానికి మంత్రి సీతక్క వచ్చిన ప్రతిసారి మండల అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. ఈ రహదారి అభివృద్ధికి 46 కోట్ల రూపాయల నిధులతో అనుమతులు మంజూరయ్యాయని టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టంగా తెలియజేశారు.త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రహదారి వంటి ప్రజా సమస్యలపై యువత స్పందించడం ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు సలహాలు ఇవ్వడం అభినందనీయమని బండ జగన్మోహన్ రెడ్డి అన్నారు.అయితే యువత రాజకీయ ప్రలోభాలకు లోనై రోడ్లపై నిరసన కార్యక్రమాలు నిర్వహించడం సరైన విధానం కాదని సూచించారు. ప్రశ్నించండి.. సూచించండి.. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి. కానీ రాజకీయ ప్రేరేపణలకు లోనై నిరసనల పేరుతో యువత తమ భవిష్యత్తును నష్టపరుచుకోవద్దు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ ఆర్టీఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో చేరడానికి ఆన్‌లైన్ దరఖాస్తులు

**ప్రజాపక్షం/జనగామ:** జవహర్ నవోదయ విద్యాలయంలో 2027 28 విద్యా సంవత్సరానికి గాను 9.11 తరగతులలో చేరడం కోసం ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ టి రమేష్ కోరారు. శనివారం వారొక ప్రకటన చేస్తూ సీట్ల భర్తి కోసం లెటరల్ ఎట్రీ సెలెక్షన్ టెస్ట్ 2027 నిర్వహించనున్నట్లు తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో ఉన్న మౌళిక వసతులు, వసతులు వినియోగించుకోవాలని కోరారు. 9వ తరగతిలో చేరాలనే విద్యార్థి 01 మే 2021 నుండి 31 జులై 2014 మద్య జన్మించి ఉండాలని, 202627లో 8వ తరగతి చదవి ఉండాలన్నారు. 11వ తరగతిలో చేరే విద్యార్థి 01 జూన్ 2010 నుండి 31 జులై 2012 మద్యలో జన్మించి 202627లో పదవ తరగతి చదివి ఉండాలన్నారు. ఆన్‌లైన్ ధరఖాస్తుకు చివరి తేదీ సెప్టెంబర్ 30 కాగా లెటరల్ ఎంట్రి టెస్ట్ 10 ఎప్రిల్ 2027న జరగనుందన్నారు. గ్రామీణ విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంతాల వారికి 25 శాతం రిజర్వేషన్లు కల్పించబడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, పిహెచ్ బాలికలకు భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీలో పాలకుర్తి ప్రగతి విద్యాలయం విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాలకుర్తిలోని ప్రగతి విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. హోరాహోరీగా సాగిన కబడ్డీ పోటీలలో పాఠశాల జట్టు విశేష నైపుణ్యాన్ని ప్రదర్శించి ద్వితీయ బహుమతి సాధించింది. ఈ పోటీలలో అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్న పాఠశాల విద్యార్థులు జి కార్తీక్, జి రామ్ చరణ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డి జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల కరెస్పాండెంట్ తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్, వీరమనేని వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ఇదే ప్రతిభను కనబరిచి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## సిగ్నల్ లేక డిజిటల్ చెల్లింపుల తంటాలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** చేతిలో స్మార్ట్‌ఫోన్..చెల్లించేందుకు ఫోన్ పే, గూగుల్ పే సిద్దంగా ఉన్నా..గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సిగ్నల్ లేక ప్రయాణికులకు డిజిటల్ చెల్లింపులు తంటాగా మారుతున్నాయి. ఆర్‌టిసి బస్సుల్లో టికెట్ తీసుకునే సమయంలో కండక్టర్లు స్కానర్ చూపిస్తున్నా సిగ్నల్ సమస్యతో చెల్లింపులు పూర్తికాక ప్రయాణికులు, కండక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లోని నెట్‌వర్క్ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఆఫ్‌లైన్ చెల్లింపులు లేదా ప్రత్యామ్నాయ డిజిటల్ టికెటింగ్ విధానాన్ని అందుబాటులోకి తేవాలని ప్రయాణికులు, కండక్టర్లు కోరుతున్నారు.

## అడవుల వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

### అటవీ ప్రాంతాల్లో ప్లాస్లిక్ అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### అటవీ శాఖ అధికారి ప్రసాదరావు



**ప్రజాపక్షం/గూడూరు;** అడవులు వన్యప్రాణుల సంరక్షణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రకృతి సంపదను కాపాడాలని అటవీశాఖ అధికారి ప్రసాదరావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా అధికారులు శ్రీమన్నారాయణరెడ్డి రాజేంద్రప్రసాద్‌లతో కలిసి కొత్తగూడ మండలంలోని శ్రీగుంజేడు ముసలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణం భీమునిపాదం పరిసర అటవీ ప్రాంతాలను సందర్శించారు. ఈసందర్భంగా అటవీ ప్రాంత పరిస్థితులు వన్యప్రాణుల సంరక్షణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ మానవ మనుగడకు పర్యావరణ సమతుల్యతకు అడవులు వన్యప్రాణులు ఎంతో కీలకమన్నారు.అడవులు స్వచ్ఛమైన గాలి నీరు వర్షాలతో పాటు జీవరాశుల మనుగడకు అవసరమైన సహజ వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. పెరుగుతున్న మానవ కా ర్యకలాపాలు అటవీ నిర్మూలన కారణంగా అనేక జీవరాశు లు ప్రమాదంలో పడుతున్నాయని వాటి సంరక్షణకు ప్ర జల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### అటవీ విస్తర్ణం పెంచాలి

ఖాళీ స్థలాలు ఇంటి పరిసరాలు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు.వన్యప్రాణులను వేటాడటం వాటి సహజ ఆవాసాలను ధ్వసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు

### ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి

అటవీ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు ప్లాస్టిక్ వ్యర్థాలను ఉక్కడపడితే అక్కడ పడేయవద్దని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల వన్యప్రాణులకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు.

### అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

అటవీ ప్రాంతాల్లో నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం వల్ల వేలాది ఎకరాల అడవులు అరుదైన జీవరాశులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వేసవి ఎండాకాలంలో అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



### వన్యప్రాణులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

వన్యప్రాణులు గ్రాయపడినా జనావాసాల్లోకి వచ్చినా ప్రజలు వాటిని వెంబడించడం దాడి చేయడం చేయకూడదని ప్రసాదరావు సూచించారు.వెంటనే సమీప అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి వాటి రక్షణకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లా అటవీ అధికారి లావణ్య సూచనల మేరకు జిల్లాలో అడవులు వన్యప్రాణుల సంరక్షణతో పాటు హరితహారం వనహహూత్సవ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా జిల్లాలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతూ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రసాదరావు వెల్లడించారు,

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనిబిజెపి రాష్ట్ర అధికారి ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బిజెపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్దిస్తే నిజాం నిరంకుశ పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు నరకం చూశారని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ సంస్థానం సర్దార్ వల్లాభాయ్



పటేల్ ప్రత్యేక చొరవతో భారతదేశంలో విలీనం అయిన సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని కాపాడుతామన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రాంమోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, రంగు రాములు, చింత స్రుజన్, ఒబిసిమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలుపుల శంకర్, తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు, పెద్దవంగర మండల అధ్యక్షుడు కట్కోజు భాస్కరాచారి, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్, అలిసేరి రవిబాబు, దేవరకొండ విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, బిజెవైఎం జిల్లా నాయకులు నూకల నవీన్, తూర్పాటి సాయి ముకేశ్, తూర్పాటి మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ మండల కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగురు) :** నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కేంద్రం వేప చెట్టు సెంటర్లో శనివారం జరిగిన సమావేశంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గౌరవ అధ్యక్షుడు దుబాపాల రవీందర్ అధ్యక్షతన కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా కొయ్యల రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా కొట్నాల సాయి ముఖేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొయ్యల రమణయ్య మాట్లాడుతూ సంఘ లక్ష్యాల సాధనకు అందరూ కలిసి పనిచేయాలి. సమాజంలో మన సేవలు గుర్తించబడేలా కృషి చేయాలని తెలిపారు. కార్యవర్గంలో ఉపాధ్యక్షుడు కొయ్యల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు కొయ్యల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా రావులపాటి నరసింహారావు, సహాయ కార్యదర్శిగా పాలడుగుల ప్రసాద్, ప్రచార కార్యదర్శి కొయ్యల పవన్‌కుమార్ ఎన్నికయ్యారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగరి ప్రవీణ్

**ప్రజాపక్షం/తాడ్వాయి :** బీరెల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగరి ప్రవీణ్ ఉపాధ్యక్షుడిగా బాసాని అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి పార్టీ శ్రేణులు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత నడుం బిగించాలని ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని తాడ్వాయి మండల ఆత్మ చైర్మెన్ మర్రి నరేష్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్అధ్యక్షుడు కోడి వెంకట్, సీనియర్ నాయకులు కాళేశ్వరం వీరచారి, దాయ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల వివరాలు పోలీస్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఠేకుమట్ల:** మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాల వివరాలను తెలంగాణ పోలీసుల అధికారిక వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలనిఎస్ఐ జి.అమూల్య సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తమ మండపానికి సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.మండపాల నమోదు ద్వారా పోలీసు సిబ్బంది ఆయా మండపాలను సందర్శిస్తూ భద్రతా చర్యలను పర్యవేక్షిస్తారని తెలిపారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసుశాఖ తరుపున భద్రత సహకారం అందిస్తామని ఎస్ఐ అమూల్య పేర్కొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు కృషి

### సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ:** సిపిఎం అగ్రనేత, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం హనుమకొండ రామ్‌నగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఉన్నత విద్యను అభ్యసించి



విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, అనంతరం కమ్యూనిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. నేటి తరం నాయకులు, కార్యకర్తలు సీతారాం ఏచూరి రాజకీయ జీవితం, సిద్ధాంత నిబద్ధతను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎంరాష్ట్ర నాయకుడు పి . శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. చుక్కయ్య, టి. ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మంద సంపత్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేడియంలోపల నలువైపులా ఉన్నటువంటి విస్తరాకులు, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ బాటిల్స్, ఐస్ క్రీమ్ కప్స్,వివిధ రకాల పేపర్ ప్లేట్స్, చాక్లెట్ పేపర్స్ అన్నింటినీ సేకరించి మున్సిపల్ సిబ్బంది కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు నామిరెడ్డి వెంకట రెడ్డి, ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ప్రతి రెండవ శనివారము ఎన్టీఆర్ స్టేడియంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమము చేపడుతుంది. అందులో భాగంగా ఈరోజు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం వాకర్స్ మిత్రుల సహకారంతో చేపట్టడం జరిగిందని, కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆరోగ్య రక్షణ ధ్యేయంగా కాకుండా పరిసరాల పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అదేవిధంగా ఈరోజు వివిధ రకాల చెట్లకు మునిసిపల్ వాటర్ ట్యాంకర్ సహకారముతో నీరు పోయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ పెద్దలు వినోద్ కుమార్ కూడా పాల్గొని, తమ వంతు సహకారాన్ని అందించారు. ఇంకనూ ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, శ్రీహరి, వెంకన్న, మహేందర్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బిక్షం, రాంబాబు, రాజన్న,దేవేందర్ రెడ్డి,రామకృష్ణ రావు, శ్రీనివాస్,ఎంఎస్ రెడ్డి, రవీందర్, లక్ష్మీ నారాయణ, ఐలేష్, ఉపేందర్, మల్లయ్య, దామోదర్ రెడ్డి, బి. రాజు, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, దామోదర్, రామకృష్ణ,తోలం వెంకటేశ్వర్లు,పగడయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, రాధాకృష్ణ, నేరెళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్ -2027 ఆన్‌లైన్ దరఖాస్తులు

**ప్రజాపక్షం/ వరంగల్ :** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027—28 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్లలో 9వ తరగతి, 11వ తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్2027ఆన్‌లైన్ దరఖాస్తులు ఈనెల 30వ తేదీలో ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవాలని వరంగల్ పట్టణంలోని మామునూర్ జవహర్ నవోదయ విద్యాలయం ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు ,ఇతర సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు, 9వ తరగతి, 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని నవోదయ విద్యాలయ సమితి నిర్ణయించిందని, ఈ ప్రవేశాలు ఎన్‌విఎస్ విధానం ప్రకారం బాహ్య సంస్థ నిర్వహించే ఎంపిక పరీక్ష ఆధారంగా జరుగుతాయన్నారు. 9వ తరగతి ప్రవేశానికి అర్హత విద్యార్థి జన్మతేదీ 01.05.2012 నుంచి 31.07.2014 మధ్య ఉండాలని. రెండు తేదీలు కలుపుకొని 2026—27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఉండాలి, విద్యార్థి ప్రవేశం కోరుతున్న జెఎన్‌వి ఉన్న అదే జిల్లాలోని ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి చదివి, విద్యా సంవత్సరం పూర్తి చేయాలి. 11వ తరగతి ప్రవేశానికి అర్హత విద్యార్థి జన్మతేదీ 01.06.2010 నుంచి 31.07.2012 మధ్య ఉండాలి. 2026—27 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతూ ఉండాలని, జెఎన్‌వి ఉన్న అదే జిల్లాలోని ప్రభుత్వ/ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతి చదివి విద్యా సంవత్సరం పూర్తి చేయాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ సెప్టెంబర్ 30న, ఎంపిక పరీక్ష తేదీ అక్టోబర్ 10న నిర్వహించడం జరుగుతుందన్నారు. రిజర్వేషన్ 75శాతం సీట్లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, 25శాతం సీట్లు పట్టణ ప్రాంత విద్యార్థులకు, విద్యార్థి తన చదువులో ఏదైనా భాగాన్ని పట్టణ ప్రాంతంలో చదివినట్లయితే వారిని అర్బన్ క్యాండిడేట్‌గా పరిగణిస్తారు. ఎస్సీ, ఎస్టీ, పిహెచ్ బాలికలకు భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇతర రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఆన్‌లైన్ దరఖాస్తులఅర్హత కలిగిన విద్యార్థులు నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే అన్నారు. భూపాలపల్లి పట్టణానికి మట్టి వినాయక ప్రతిమలను పంపించినందుకు రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ మట్టి గణేశుడి ప్రతిమలను పూజించి నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని అన్నారు. ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈ 14న జరుపుకోబోయే వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## కాళేశ్వరం ఆలయంలో నవరాత్రుల వినాయక విగ్రహం స్థాపన

**ప్రజాపక్షం/కాళేశ్వరం;**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని ఆదిముక్తీశ్వర ఆలయం వద్ద గల కాళేశ్వర ముక్తీశ్వర స్వామి బాలాలయం సన్నిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం 9:30 గంటలకు వినాయక విగ్రహ స్థాపన,పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.గణనాథుని పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితుడికి అందజేసిన ఎస్ఐ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని రాంబోజి గూడెం గ్రామానికి చెందిన రాంపల్లి యాదగిరి అనే వ్యక్తి తన మొబైల్ ఆగష్టు 23న పోగొట్టుకున్నాని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఎస్ఐ ఊర సృజన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మొబైల్‌ను సిఇఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రై చేసి మొబైల్‌ను వెతికారు. శనివారం యాదగిరిని పోలీస్ స్టేషన్‌కు రప్పించి అతనికి మొబైల్‌ను ఎస్ఐ సృజన్ కుమార్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాకూబ్ పాల్గొన్నారు.

## పల్లా సుందర్ రాం రెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నిర్మాల గ్రామంలో మృతిచెందిన సీనియర్ నాయకుడు కట్ట ఐలయ్య, నాగట్టి సిద్దయ్య కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు ఇంటి మల్లారెడ్డి, మేడ రాందయాకర్, మేడ చిరంజీవి, మేడ రాంచందర్, బింగి శ్రీనివాస్, వడ్లకొండ నరేష్, మేడ శ్రీను, మేడ శేఖర్, వడ్లకొండ శ్రీకాంత్, తదితర బీఆర్ఎస్ గ్రామ నాయకులున్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో సీ తారాం ఏచూరి రెండో వర్ధంతి వేడుకలు సిపి ఎం పార్టీ మండల కమి టీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఏ చూరి చిత్రపటానికి పూ ల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి ఏచూరి స్ఫూర్తితో వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తులను ఏకం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యురాలు ఎండీ షబానా, సిపిఐ ఎమండల కార్యదర్శి రాజు, పాలకుర్తి మండల కార్యదర్శి సారయ్య, నాయకులు యాకయ్య, రజిత, రాజు, కొమురయ్య, శంషుద్దీన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరనున్న గణనాథుడు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలు, ఆవాస గిరిజన తండాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు జోరందుకున్నాయి. నవరాత్రుల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు శివనగర్‌లోని వందన డిజి హైస్కూల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మట్టి గణపతి విగ్రహాల తయారీ, వినియోగం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి మట్టి గణపతులను ప్రోత్సహించాలని సూచించారు. మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆడెపు శ్యామ్, వైస్ ప్రిన్సిపల్ విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**రాయపర్తిలో:** మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్, లహరి పబ్లిక్ స్కూల్ పాఠశాలలో ముందస్తు గణపతి నవరాత్రి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌లు ఎనగందుల సంతోష్, టి రవి చందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని అన్నారు. మట్టి విగ్రహాలతో ప్రకృతిని, నీటి వనరులను పరిరక్షించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, శ్రీవాణి, చైతన్య, పద్మ, సుమలత, శైలజ, రజిత, అనిత, మమత, సిరివల్లిక, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్ల:** చిట్యాల సర్కిల్ పరిధిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ వై సతీష్‌ను ఎంఆర్‌పిఎస్ మండల ఇన్‌చార్జ్ రేణుకుంట్ల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు మాదుగుల వీరయ్య మాదిగ,మండల కమిటీలను సిఐకి పరిచయ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. నూతన సిఐ వై సతీష్‌ను ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాం రాంచందర్,కన్నూరి సారయ్య,అక్కల రాజయ్య,అంబాల సారయ్య,అక్కల బద్రయ్య,ఇల్లందుల శంకర్, మచ్చ పైడి తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు మనువాద శక్తులతోనే పెద్ద ప్రమాదం

### ప్రముఖ సంఘ సేవకుడు సిహెచ్. రవీందర్




**ప్రజాపక్షం/హనుమకొండ :** భారత్ కు మనువాద శక్తులతోనే పెద్ద ప్రమాదం అని ప్రముఖ సంఘ సేవకులు సిహెచ్. రవీందర్ అన్నారు.అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సెప్టెంబర్ పదిహేడు చారిత్రక సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్, హనుమకొండలో అరసం అధ్యక్షుడు బూర భిక్షపతి అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ సంఘ సేవకులు సిహెచ్ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్మృతులను మనమందరం గుర్తు చేసుకోవాలని, ఇప్పుడు భారత్‌కు మనువాద మతోన్మాద శక్తులతో నే పెద్ద ప్రమాదముందని అన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన నిధి బ్రహ్మచారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాట చరిత్రకు ముందున్న చారిత్రక క్రమాన్ని, పోరాటఘట్టాలను ఒక్కొక్కటిగా కళ్ళకు కట్టినట్లు వివరించారు. అరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 కు ఒక చారిత్రిక పోరాట నేపథ్యం ఉన్నద న్నారు. అరసం రాష్ట్ర అధ్యక్షుడు పల్లేరు వీరాస్వామి మాట్లాడుతూ నాడు కంఠాత్మకూర్ భూస్వామి ప్రతాపరెడ్డి చేసి న దురాగతాలను వివరించారు. తదనంతరం జరిగిన కవిసమ్మేళనంలో నా తెలంగాణ అనే అంశముపై రామబ్రహ్మాచారి, ప్రసూన, పిట్ట సాంబయ్య, గునిగంటి రమేష్, రాజేందర్, పి. రవీందర్, నిధి, భిక్షపతి, వీరస్వామి కవితలను సభికులకు వినిపించారు. డాక్టర్ మార్క శంకర్ నారాయణ్ణ రచించన ఆ పోరాట యోధులను ఎలా మరువగలం అనే వీడియో పాటను సిహెచ్ రవీందర్ ఆవిష్కరించారు.

# వెల్‌నెస్ సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలి

### ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** ఉద్యోగులు, జర్నలిస్టుల వైద్య సేవల కోసం నడుస్తున్న హన్మకొండలోని వెల్‌నెస్ సెంటర్‌లో తీవ్రమైన మందుల కొరత ఉందని, దీనిని నివారించాలనిఎస్‌టియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వే మునూరి రాంబాబు కోరారు. శనివారం హన్మకొండలోని వెల్ నెస్ సెంటర్ కు వెళ్లినపుడు అనేక మంది ఉద్యోగులు, పెన్షనర్లు అనారోగ్య సమస్యలతో వచ్చి పూర్తి స్థాయిలో మందులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గమనించడం జరిగిందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన బిపి, షుగర్, థైరాయిడ్ వంటి జబ్బులకు వాడే మందులకోసం ప్రతి నెలా వస్తున్న వారు, అరకొర మందులు లభించటం వల్ల బయట కొనుగోలు చేయాల్సి వస్తుందని, తమ పెన్షన్‌లో ప్రతి నెల డబ్బులు కట్ చేస్తూ మందులు పూర్తిగా ఇవ్వకపోవడం ఏమిటని పెన్షనర్‌లు వాపోతున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం ఒకే వెల్ నెస్ సెంటర్ ఉండటం వల్ల ప్రతి నిత్యం వందలాది మంది వస్తున్నా, వారందరికీ మందులు ఇవ్వటానికి ఒకే ఒక కౌంటర్ ఉండటం వల్ల గంటల తరబడి పేషెంట్లు వేచి చూడవలసి వస్తున్నదని, కౌంటర్‌ల సంఖ్యను పెంచి సమస్యను నివారించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి నెలా అవసరమైనన్ని మందులు పంపిణీ చేయాలని కోరారు.అదే విధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వెల్ నెస్ సెంటర్‌ల సంఖ్యను పెంచి, వైద్యులను నియమించాలని, నాణ్యమైన సేవలు త్వరిత గతిన అందించేలా చూడాలని కోరారు.

# అనుమతులు లేకుండా మంటపాలు ఏర్పాటు చేస్తే చర్యలు

### ఎస్‌హెచ్‌ఒ రామ్మోహన్



**ప్రజాపక్షం/ఖానాపురం:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మంటపాల ఏర్పాటు, అలంకరణ, ఊరేగింపులకు సంబంధించి పోలీస్‌శాఖ పలు నిబంధనలు, మార్గదర్శకాలను జారీ చేసింది. శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఉత్సవ కమిటీలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఖానాపురం ఎస్‌హెచ్‌ఒ గుగులోతు రామ్మోహన్ సూచించారు. మంటపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలు ముందుగానే పోలీస్, విద్యుత్ శాఖల నుండి అనుమతి(ఎన్‌ఒసి) పొందాలి. ప్రమాదాలు జరగకుండా నిపుణులైన ఎలక్ట్రీషియన్‌తో వైరింగ్ చేయించి, నాణ్యమైన స్విచ్‌లు, విద్యుత్ పరికరాలను వినియోగించాలి. మంటపాలను గాలి, వర్షాలను తట్టుకునేలా పటిష్టంగా నిర్మించాలి. భక్తుల భద్రత కోసం మంట పాల వద్ద 24 గంటలు పనిచేసే సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను అందుబాటులో ఉంచాలి. రాత్రి 9గంటల తర్వాత మైకులు నిలిపివేసి శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే మంటపాల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఎస్‌హెచ్‌ఒ రామ్మోహన్ హెచ్చరించారు. గణేష్ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు.

# సమర్ధవంతంగా చిన్నారుల వ్యాక్సినేషన్ సెషన్

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి



**ప్రజాపక్షం/ వరంగల్ :** చిన్నారుల వ్యాక్సినేషన్ సెషన్ సమర్ధవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ రాజా రెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని యుపిహెచ్‌సి కీర్తి నగర్ పరిధిలోని అబ్బనికుంట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న అవుట్ రీచ్ ఇమ్యూనైజేషన్ సెషన్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ సెషన్‌లో అందుతున్న సేవలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డ్యూ లిస్ట్ ప్రకారం పిల్లలను ముందుగానే మొబిలైజ్ చేసి, అర్హులైన ప్రతి చిన్నారికి నిర్ణీత సమయంలో టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలను, ఏఎన్‌ఎమ్‌లను ఆదేశించారు. ప్రతి వ్యాక్సినేషన్ సెషన్‌కు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. టీకాలు వేయించిన అనంతరం పిల్లలను కనీసం 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచి, అనంతరం మాత్రమే తల్లిదండ్రులతో పంపించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల షెడ్యూల్ (నేషనల్ ఇమ్యూనైజేషన్ షెడ్యూల్) ప్రకారం సరైన వ్యాక్సిన్, సరైన డోస్, సరైన వయస్సు, సమయంలో, నిర్ణీత విధానంలో టీకాలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే నెలలో నిర్వహించాల్సిన అన్ని ఇమ్యూనైజేషన్ సెషన్లు తప్పనిసరిగా పూర్తి స్థాయిలో నిర్వహించి, ఒక్క అర్హత కలిగిన చిన్నారి కూడా టీకాలకు దూరం కాకుండా ఆశాలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డిఎంహెచ్‌ఓ సూచించారు. ప్రతి చిన్నారికి సమయానికి పూర్తి టీకాలు అందించడం ద్వారా నివారించగల వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన నాగపూర్ రైల్వే ఎస్‌పి



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం నాగపూర్ రైల్వే ఎస్‌పి మంగేష్ షిండే కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఆలయ కారయనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ స్వామి వారి శేషావస్త్రాలను అందజేశారు . వారి వెంట ఎస్సై చల్ల రాజు, టూరిస్ట్ పోలిసులు అరుణ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## మాతా, శిశు శ్రేయస్సే లక్ష్యం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో మాతా శిశు శ్రేయస్సు కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్ సికేఎం మెటర్నరీ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 110 మంది రోగులకు న్యూట్రిషన్ ఫౌడర్ బాక్సులు, పండ్లను పంపిణీ చేశారు. మాతా శిశువుల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి పోషకాహారం అందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు సోమా వేణుగోపాల్, జులూరు కృష్ణమూర్తి, నాయని అనిల్‌కుమార్, మదూరు గణేష్ కుమార్, శ్రీరామ్ రవీందర్, ఈ రాఘవులు, రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** రాజీమార్గమే రాజమార్గం మని సీనియర్ సివిల్ జడ్జ ప్రతీక్ సిహాగ్ అన్నారు. నర్సంపేట లో జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా కోర్టులో లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ , తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ ప్రతీక్ సిహాగ్ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకున్న కేసులు 74, నేరం ఒప్పుకున్న కేసులు 150, సివిల్ కేసులు1, బ్యాంకు కేసులు14, పెట్టి కేసులు 411, ఎక్సైజ్ కేసులు 5 పరిష్కారమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ ఎండి యూసుఫ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ గిరిధర్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలువేరు కిరణ్ కుమార్ ,లోక్ అదాలత్ మెంబర్స్ షేక్ రహీముద్దీన్, దొంతి సాంబయ్య, మోటూరి రవి, ఏజిపి అంబటి రాజకుమార్, న్యాయవాదులు టి .సునీత, పండుగ శ్రీనివాస్, పాలడుగుల ప్రవీణ్, సీఐలు, ఎస్సైలు, బ్యాంకు సిబ్బంది, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు పోలీస్‌ల నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో, భద్రత ప్రమాణాలను పాటిస్తూ గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. శనివారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకునే నిర్వాహకులు తప్పనిసరిగా తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## గొర్లవీడులో ఉచిత మెడికల్ క్యాంపు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మండలం గొర్లవీడులో ఐలాపురం వీరమ్మ స్మారకార్థమ్ మెడికవర్ హాస్పిటల్ వరంగల్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి150 మందికి గుండె పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మందల విద్య సాగర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మందల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ క్యాంపునకు గొర్లవీడు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత కంటి, బీపీ షుగర్ గుండె పరీక్షలు చేపించుకొన్నారు. ఈ సందర్బంగా సాగర్ రెడ్డి, రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పుష్పలీల, వీరస్వామి, పారిజాతలకు,మెడికవర్ హాస్పిటల్ వారికి, లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపులో మెడికవర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ సంతోష్, లయన్స్ క్లూ అప్తాల్నిస్ట్ వెంకన్న, పినగాని నరసయ్య, ధరణి రమణ చారి, కుటుంబ సభ్యులు మియాపురం రవి లలిత, మాటూరి పారిజాతం, విజయగిరి మణెమ్మ పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ తరలింపుపై బిజేపి ఆగ్రహం

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మహాదేవపూర్ మండల ప్రజలకు అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలించడంపై బిజేపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది శనివారం బిజేపి మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రాణ్ కుమార్ మండల ప్రజలకు అందుబాటులో ఉన్న గ్యాస్సేవలను సంబందిత అధికారులు స్వప్రయోజనాల కోసం దూరం చేసారని ప్రకటనలో ఆరోపించారు.ప్రజలకు గ్యాస్ సేవలను దూరం చేయడం వెనుక ఉన్న కుట్రలను అధికారులు,ప్రజాప్రతినిధులు స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు. వెంటనే అధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీని మ హాదేవపూర్ కేంద్రంగా కొనసాగించేలా చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లే కుంటే బిజేపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణలో శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పీస్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భగా సిఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని అన్నారు. ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని, ప్రతి గణేష్ మండ పం వద్ద ప్రజలకు అవగాహన కల్పించేదుకు సైబర్ క్రైం ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని, ఆపద సమయంలో అత్యవసర నంబర్లు 112,1930, 8712658116 లను మండపం వద్ద స్పష్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సాంబమూర్తి,మస్జిద్ కమిటీ,క్రిస్టియన్ పెద్దలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను, పార్టీ బలోపేతం చేయాలని, అదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రెండవ డివిజన్లోని భగత్ సింగ్ నగర్, రింగ్ రోడ్డు వద్ద గల సీతారాం ఏచూరి కాలనీలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా, జేఎన్ యూ యూనివర్సిటీకి రెండుసార్లు అధ్యక్షుడిగా విద్యారంగ సమస్యలపై ఇందిరా గాంధీ తో మాట్లాడి మెప్పించిన గొప్ప నాయకుడు అని ఆయన అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో కామన్ మినిమం ప్రోగ్రాం రూపొందించి పేదలకు ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కు చట్టం లాంటి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. దేశం ప్రజాస్వామ్యానికి హాని కలిగినప్పుడు మతోన్మాద చర్యలు పేట్రేగినప్పుడు వాటిని రక్షించడంలో ప్రతిపక్ష పార్టీలను ఏకం చేయడంలో కీలకపాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను పార్టీని బలోపేతం చేయడం కోసం పార్టీ కార్యకర్తలు అంతా సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు మంద మల్లేశం, పెండ్యాల రవి, రాధా, అమృత్, అనిత, కమల, కళావతి, రాజేశ్వరి, లక్ష్మి , రాణి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి ముద్దు.. రంగుల ప్రతిమలు వద్దు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పర్యావరణ పరిరక్షణతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మట్టి గణపతి ప్రతిమలనే వినియోగించాలని సీనియర్ యోగా గురువు జంగా గోపాలరెడ్డి పిలుపునిచ్చారు.మహిళా వాకర్స్ అరుణారెడ్డి, తిరుమల తదితరుల ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ శనివారం పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆరవ రోజు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమలను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.పండుగల పేరుతో పర్యావరణానికి నష్టం కలిగించకుండా, ప్రకృతికి మేలు చేసే సంప్రదాయాలను పాటించాలని సూచించారు.అనంతరం పోస్టర్లను ప్రదర్శిస్తూ వాకర్స్‌కు అవగాహన కల్పించారు. “మట్టి గణపతి ముద్దు.. రంగుల ప్రతిమలు వద్దు” అంటూ నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో మహిళా వాకర్స్ విజయ ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి




**ప్రజాపక్షం/కమలాపూర్:** దళిత పునాదులపై ఏర్పడ్డ బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి తెలంగాణ సమాజం నుంచి తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీంపల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ కుమారస్వామి, తడక శ్రీకాంత్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు అన్నారు. టిపిసిసి, డిసిసి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు ఆదేశాలతో, కమలాపూర్ మండలం శనిగరం గ్రామ కూడలిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసాల శ్రీనివాస్ అధ్యక్షతన దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ శాసన మండలి సభ్యులు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో ధర్నా చేపట్టారు. డిసిసి ఇంచార్జీలు పాడి కల్పన, మాట్ల రమేష్, బొల్లం రాజిరెడ్డి, విష్ణుదాస్ వంశీధర్ రావు, ఆడెపు విజయ, పుల్ల శోభన్, రెక్కల నారాయణ రెడ్డి, గూడెపు మొగిలయ్య, నాంపల్లి ప్రభాకర్, జనగాని శివకృష్ణ, గట్ట శ్రీధర్, నెగ్గల లింగయ్య, మాట్ల కళ్యాణ్, కొండ తిరుపతి, పరశురాములు, పల్లె సమ్మిరెడ్డి, దూడ శ్రీకాంత్ రెడ్డి, గాలిబు నవీన్, భాషబోయిన రమేష్, తాటిపాముల రాములు, పూజారి రమేష్, పైసా శరత్, చీరాల రోహిత్, దేశిని ప్రవీణ్, అబ్బరవీణ అనిల్, శనిగరపు రమేష్, గంధసిరి అనిల్, మౌటం నా గ రాజు, జన్ను బిక్షపతి, వసంత రావు, వీరేశం పాల్గొన్నారు.

# ప్రజల అందరి భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి



**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా ప్రతి శనివారం నిర్వహిస్తున్న ఊరు కోసం ఒక రోజు శ్రమదాన కార్యక్రమం 18వ వారం కమలాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతి సర్పంచ్, పాలకవర్గం, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శ్రమదానం నిర్వహించారు. పాఠశాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు ఎవరి పరిసరాలను వారు పరిశుభ్రంగా చేసుకుంటే గ్రామం స్వచ్ఛ కమలాపూర్ గా మారుతుందన్నారు. పారిశుద్ధ్య పరిరక్షణతోటే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతి పాలకవర్గం ఊరు కోసం ఒక రోజు పేరుతో ఆ పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా చేశారని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయిన పాఠశాల ఆవరణ ఇప్పుడు చాలా అందంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు మార్క అశోక్, ఆవునూరి తిరుపతి, పిల్లి సతీష్, ఎండవెల్లి మల్లారెడ్డి, రాంశెట్టి రాజయ్య, తుమ్మ రాజేష్, గంధసిరి బిక్షపతి, పుల్ల ఐలయ్య, మౌటం సంపత్, ఓస్కుల రత్నం, కనుకుంట్ల అరవింద్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి




**ప్రజాపక్షం, కమలాపూర్ :** వినాయక చవితి సందర్భంగా ప్రకృతి సిద్ధంగా మట్టితో తయారైన వినాయక ప్రతిమలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాల ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు రసాయనాలతో తయారైన వినాయక ప్రతిమలను పూజించకుండా మట్టితో తయారైన వినాయక విగ్రహాలను పూజించాలని, వారిలో మార్పు తీసుకురావాలని ప్రతి ఒక్కరు మట్టితో తయారైన విగ్రహాలని పూజించాలని కోరారు. రసాయనలతో చేసిన విగ్రహాలతో అనేక అనార్థాలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని ఉద్దేశ్యంతో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయించి తల్లి దండ్రులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షంతో ఆనందం.... దారిలేక ఆందోళన



**ప్రజాపక్షం/నెక్కొండ :** ఈ ఏడాది కురిసిన తొలి భారీ వర్షం శనివారం నెక్కొండ మండల కేంద్రాన్ని తడిపింది. వర్షంతో ఎండల నుండి ఉపశమనం లభించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేసినా, 4వ వార్డులో రోడ్డుపై భారీగా నీరు నిలిచిపోవడంతో అదే ఆనందం ఆందోళనగా మారింది. రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కోసం ఎదురుచూసినా ప్రజలకు తొలి భారీ వర్షం ఆనందాన్ని కలిగించినా..వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడం సమస్యగా మారింది. అధికారులు స్పందించి నీరు నిలిచిపోకుండా డ్రైయినేజీ, రహదారి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## మి భూభాగం మికే.. మా భూభాగం జోలికి రావొద్దు...

**ప్రజాపక్షం/తాడ్వాయి :** మీ భూభాగం మీకే.. మా గ్రామ భూభాగం జోలికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదని కామారం గ్రామ సర్పంచ్ కోర్నపల్లి సావిత్రి, గ్రామస్తులు స్పష్టం చేశారు. సర్వే నం.146, పరిదిలోని భూమిపై వివాదం నెలకొన్న నెపథ్యంలో శనివారం వారు సంబంధిత రికార్డులు, ఆదారాలతో మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్నపల్లి సావిత్రి మాట్లాడుతూ 146 వ సర్వే నంబర్ ప్రకారం ఈ భూభాగం తమ గ్రామానికే చెందినదేనని తమ వద్ద అన్ని అధికారిక ఆధారాలు తమ వద్ద భద్రంగా ఉన్నాయని తెలిపారు. తమ భూమి రక్షణ కోసం 2020 నుండి పోరాటం చెస్తున్నామని, ఈ సమస్యని పరిష్కరించాలని ఎన్నోసార్లు రెవెన్యూ, ఉన్నాతాదికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు పెర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాడ్వాయి సర్పంచ్ వాస్తవాలు తెలుసుకోకుండా, పూర్తి సమాచారం, క్షేత్రస్థాయి రికార్డులు పరిశీలించకుండా కామారం భూభాగం పై బాద్యాతరహిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. వాస్తవాలను వక్రీకరిస్తే చట్టపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సి.ఎం రిలీప్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం /కొండాపూర్ :** కొండాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 13 మంది లబ్దిదారులకు రూ. 5లక్షల విలువైన సీఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను డీసీసి అద్యక్షురాలు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శనివారం పంఫిణి చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు సిఎం రిలీఫ్ పండ్‌తో లబ్దిదారులకు భరోసా లబిస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మల్లారెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ

**ప్రజాపక్షం /హత్నూరః** శనివారం నస్తీపూర్ గ్రామ పంచాయతీ వెలుగు గ్రామైక్య సంఘం ఆద్వర్యంలో ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లి పిల్లలకు నూతన వస్త్రాలు ,చిన్నారుల పేర్ల మీద సుకన్య యోజన పథకం కింద రూ. 1000 లు బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అప్పుడే మహిళలకు సరైన గౌరవం పెరుగుతుందన్నారు. సకాలంలో పెళ్లిళ్లు జరిగితే అందరికి అమ్మాయిలు దొరుకుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అద్యక్షురాలు స్వప్న కార్యదర్శి సుజాత కోశాదికారి అక్షయ గ్రూప్ లీడర్లు గ్రూప్ సభ్యులు చిన్నారుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## జ్వాలా ట్రస్ట్ జెవివి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**ప్రజాపక్షం/మంగపేట :** జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ సంయుక్తంగా శుక్రవారం జడ్పిహెచ్ఎస్ కమలాపురం పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారుగా 15 మంది స్వచ్చంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొలగోట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణప్రయా స్థితి లో ఉన్న అనేకమందికి రక్తదానం చేయటం వల్ల వారికి ప్రాణదానం చేసినట్టే అని చెప్పారు.

## దశదిన కర్మలకు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యం బాలేక బత్తుల ఆదిలక్ష్మి చనిపోగా ఆ గ్రామస్తులచే విషయం తెలుసు కున్న శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్ శుక్రవారం ఆదిలక్ష్మి దశదిన కర్మలకు విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికీ మనోధైర్యం ఇచ్చి వారికీ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సోయం ఈశ్వర్, పూజారి శ్రీనివాస్ కుదురుపాక చిట్టిబాబు ఆనందం గన్నుజు నవీన్ కుమార్ ఎండీ అఫ్జల్ పాషా పగిడిపల దామోదర్ గొప్ప చంద్రకాంత్b కొమరం పుల్లారావు రూప భద్రయ్య, పండ శ్రీను నవీన్ మీడియా ఇంచార్జి మునిగేల నరేష్ పాల్గొన్నారు.

## కెసిఆర్, హరీష్‌రావు, కెటిఆర్ వెంటనే క్షమాపణల చెప్పాలి



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పామ్‌హౌస్ సమీపంలో జరిగిన ఎర్రవల్లి ,వరరాజపూర్ గ్రామాల్లోని దళితుల నిరసనపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేతలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేసారు. దళితులను రాక్షస జాతితో పోల్చడం వారి వస్తున్న స్థలాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేసినట్లు చెప్పడం అతికాయ చర్యలేను ఇది కుల వివక్షతకు ప్రతీక అయ్యిందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు ప్రముఖ వ్యాఖ్యలు దళితులను అవమానించేలా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య ఇలాంటి చర్యలను సహించరాదన్నారు.

**సమావేశ వివరాలుః** సభను పటాన్చెరు కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మండల అద్యక్షుడు సుదాకర్ గౌడ్, దేవానందం, అన్నున్న, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు భరత్ యాదగిరి తదివతర నేతలు పాల్గొన్నారు. పటాన్ చెరు జిల్లా ధళత నేతలు జై శ్రీమషేష్ , శంకరయ్య, పీటర్ నాగేష్, చంద్రయ్య, ప్రవీణ్, రవి, సందీప్, హనుమంతు కిరణ్, శ్రీను, ప్రకాష్, పాల్గొన్నారు. దేశ అబివృద్ధి క్రమంలో కూడా కుల ఆదారిత వివక్ష ఇంకా కొనసాగడం భాదాకరమన్నారు. కేసీఆర్ ,హరీష్‌రావు, కేటీఆర్ వెంటనే దళిత సమాజానికి క్షమాఫణలు చెప్పాలి లేకపోతే దళిత సంఘాల ఐక్యంగా తీవ్ర చర్యలకు సిద్ధంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు ఇప్పటికే ఇచ్చిన హామీలు ప్రభుత్వ పాలనలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు వచ్చిన మేలు నష్టాల వివరాలను పరిశీలించ నిర్ణయం తీసుకోవాలని సూచన చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై తాత మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను కూడా సమావేశంలో ఖండించారు.

## ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** జేపి కాలనీ డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన పరిధిలోని శాంతినగర్‌లో కాలనీలో రూ19 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వర్షపు నీటి పారుదల కాలువల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిలిచపోకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట్ల డ్రైనేజ్ ,వర్షపు నీటి కాలువల నిర్మాణానికి ప్రాదాన్యత ఇస్తున్నానమని తెలిపారు. శాంతి నగర్ కాలనీ ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని రూ. 19 లక్షల నిధులతో ఈ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. పటాన్చెరు జేపి కాలనీ డివిజన్లలో ఇప్పటికి పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రోడ్లు డ్రైనేజ్ తాగునీరు, వీది దీపాలు, తదితర మౌళిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులు తయారీ



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** తారా ప్రభుత్వ కళాశాల (ఎ) సంగారెడ్డిలో కో క్లబ్ ఆద్వర్యంలో Clean and Green Campus. కార్యక్రమంలో భాగాంగా విద్యార్థులలో మట్టి వినాయక ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్‌ప్రొఫెసర్ ఎం.ప్రవీణ మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి పూజించడం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్లాస్టరర్ ఆఫ్‌పారిస్ రసాయన రంగులతో తయారు చేసి విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన అందువల్ల సహజమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉపయోగించడం పర్యావరణ హితమైన విదానమని తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈకో క్లబ్ కన్వీనర్, డా. బిషోపియా రాణి వైస్ ప్రిన్సిపాల్ డా. సుచిత్రా సింగ్ ఇతర అద్యాపకులు పాల్గొన్నారు. ఈకో క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల తయారీలో విద్యార్థులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. మట్టి వినాయకుడు పర్యావేణానికి మేలు, మన ఆరోగ్యానికి మేలు, అనే సందేశాన్ని విద్యార్థులు సమాజానికి అందించారు.

## వైద్య సిబ్బందిపై దురుసు ప్రవర్తన సహించేది లేదు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జోగిపేట ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందిపస దురుసుగా ప్రవర్తించినా , అసభ్య పద జాలంతో ధూషించినా. ఎంత మాత్ర సహించేదులేదని జోగిపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య హెచ్చరించారు. వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి సిబ్బందివ మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల ఆసుపత్రి లో చోటు చేసుకునన కొన్ని సంఘటనల నేపథ్యంలో డాక్టర్ సౌజన్య స్పందిస్తూ రోగులకు వైద్య సేవలు అందించడం తమ బాద్యత అని అదే సమయంలో విదుల్లో ఉన్న సిబ్బందితో మర్యాదగా వ్యవహరించాల్సిన బాద్యత రోగులు వారి బంధువులపై కూడా ఉందన్నారు. వైద్య సిబ్బందిని బెదరించడం ,దురుస్గు మాట్లాడం ,విధులకు ఆటంకం కలిగించడ వంటి చర్యలను ఏట్టి పరిస్థితిల్లోను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిబందనలు ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని వారిపై పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉన్న వనరులతో మెరుగైన వైద్య సదుపాయాలు, కల్పించేందుకు వైద్యులు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**ప్రజాపక్షం /హత్నూరః** శాసన సభ ప్రారంభం రోజు శాసన సభ ప్రాంగణంలో చోటు చేసుకున్న ఉద్రిక్తత సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమాట్ పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచి వాఖ్యాలకు నిరసనగా శనివారం హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో భారీ దర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఒక బాద్యత గల ఎమ్మెల్సీ పదవిలో ఉండి శాసన స్పీకర్, గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. వెంటనే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు కృష్ణ, గుండ్ల మాచునూరి సర్పంచ్ శ్రీహరి, మచ్చర్ల సర్పంచ్ బ్యాగరి యాదగిరి, గోవింద్ రాజ్, పల్లి సర్పంచ్, బండ మీది రాజు కాసాల సర్పంచ్ కోటంల వెంకటేష్ పన్యాల సర్పంచ్ వెంకటేష్, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, నాయకులు హకీమ్ రాజేందర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/చేర్యాల:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఘనంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు బూరుగు సురేష్ గౌడ్ డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేషంలో బూరుగు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందపరచాలని కోరారు. గత బిఆర్ఎస్, ప్రస్తత కాంగ్రెస్ ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదని విమర్శించారు. బిజేపి అధికారంలోకి వస్తే ప్రభుత్వ లాంఛనాలతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో సెర్ప్ సీసి మృతి



**ప్రజాపక్షం /కొండాపూర్ :** ప్యాసెంజర్ ఆటోను కారు డీకొటిన ఘటనలో తీవ్రంగా గాయపడిన సెర్ప్ సీసీ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం సెప్టెంబర్ 10న ఉదయం 10.50 గంటల సమయంలో సంగారెడ్డి పట్టణానికి చెందిన సీసి నిర్మలా విధి నిమిత్తం ప్యాసింజర్ ఆటోలో కొండాపూర్ మండలానికి వెళ్తుండగా కీష్టయ్య గూడెం ఎక్స్‌రోడు వద్ద టీఎస్ 15 హెచ్, 1323 నంబర్ గల కారు ఆటోను డీ కొట్టింది. ఈ ప్రమదంలో ఆటో డ్రైవర్తో పాటు ప్రయాణికుల నిర్మల సుమిత్రలకు గాయాలయ్యాయి. నిర్మలకు తల ,ఛాతీపై తీవ్ర గాయాలు కావడంతో సంగారెడ్డిలోని గోకుల్ ఆసుపత్రిలో తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ సిటిజన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సెప్టెంబర్ 11 న రాత్రి 10.50 గంటలకు మృతి చెందారు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతి దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



**ప్రజాపక్షం సంగారెడ్డి :** శివాజీ యువజన సంఘం ఆద్వర్యంలో మట్టి గణపతుల పంఫిణి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోన పోతిరెడ్డి పల్లి కొత్లాపూర్ రోడ్డులో శివాజీ యువజన సంఘం ఆద్వర్యంలో మట్టి గణపతుల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అద్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఫోరమ్ అద్యక్షులు శ్రీదర్‌మహేంద్ర మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పంఫిణి చేస్తున్న శివాజీ యువజన సంఘం అద్యక్షులు గడ్డం పాండురంగం కార్యదర్శి శంకరి శ్రీకాంత్ రెడ్డి వారి బృందం పర్యావరణ హితం కోరుతూ ఒకసామాజిక సాంస్కృతిక ఉద్యమంగా మట్టి గణపతులను పంఫిణి చేయడం అభినందనీయమని అన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో పాటు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలని గ్రామ ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గ్రామంలో మట్టి వినాయకులను మాత్రమే ఏర్పాటు చేసుకొని పర్యావరణహితమైన పండుగ నిర్వహించుకోవాలని సూచించారు.మట్టి సహజసిద్ధమైన పధార్థం కావడంతో మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోయి నదులు, చెరువులు, వాగుల వంటి నీటి వనరులను కాలుష్యం బారి నుంచి కాపాడుకోవచ్చని, భక్తి పేరుతో పకృతికి హాని కల్గించకుండా వినాయక చవితిని జరుపుకోవాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు రసాయన రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**ప్రజాపక్షం/ పాపన్నపేట :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏబీవీపీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కన్వీనర్ సంతోష్ పేర్కొన్నారు. విద్యారంగంలో నెల కొన్న సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ శనివారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపద్యంలో నాయకులను శనివారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు కొత్తపల్లి గ్రామానికి చెందిన గుడ్డింగారి రాజు (25) ఆటో డ్రైవర్ గా పని చేస్తు జీవిస్తున్నాడు. కాగా శుక్రవారం ఉదయం సమయంలో పని ఉందని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. శుక్రవారం రాత్రి సమయంలో శానాయిపల్లి శివారులో రోడ్డుపై తలకు గాయాలతో పడి ఉన్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు.

## మొక్కలను నాటండి పర్యావరణను కాపాడండి

**ప్రజాపక్షం/ హుస్నాబాద్:** పట్టణంలోని ప్రతి ఇంటింటా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని వాటితోనే పర్యావరణ కాపాడిన వారం అవుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి పట్టణ ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలోని 9 , 19 వార్డుల్లోపురపాక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పూల, పండ్ల మొక్కలను పంపిని చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు చెట్ల పెంపకం తగ్గడంతో వ ర్షాలు సకాలం పడక పోవడం పర్యావరరణ కలుశితం చెందడం వల్ల ప్రజలు ఆనారోగ్యం చెందుతున్నారని అన్నారు.

## తల్లి మరణం తట్టుకోలేక కుమారుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం / పెద్ద శంకరంపేట:** తల్లి మరణం తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన దంపతుల మధ్య వివాదం చెలరేగగా.భర్తతో గొడవపడి హైదరాబాద్ దుండిగల్ లో ఉరి వేసుకుని భార్య బేతమ్మ (45) ఆత్మహత్య చేసుకుంది.తల్లి మృతి తట్టుకోలేక కుమారుడు నాగధార ప్రవీణ్ (21) తన గ్రామానికి వచ్చి కోలపల్లి శివారులోని బాపు పటేల్ చేనులో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి నాగదార శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

## జిఎంఆర్ స్కూల్ ఆధ్వర్యంలో "ఎకో-ఫ్రెండ్లి గణేశ"...



**ప్రజాపక్షం/సిద్ధిపేట అర్బన్ః** జిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సిద్ది పేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం "ఎకోఫ్రెండ్లి గణేశ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ స్కూల్ డైరెక్టర్లు మాట్లాడుతూ జిఎంఆర్ విద్యాసంస్థను ప్రారంభించాలనుకున్నప్పుడు సమాజంలో ఇప్పటికే ఎన్నో స్కూళ్లు ఉన్నాయి, మరి మా స్కూల్ ద్వారా సమాజానికి ఎలాంటి వినూత్న సందేశాన్ని ఇవ్వగలం? అనే ప్రశ్న మాకు ఎదురైందని,అందుకే నేచర్,నేషన్,నెక్స్ట్ జన్ అనే అద్భుతమైన నినాదంతో, సరి కొత్త ఆశయంతో మా పాఠశాలను ముందుకు నడిపించాలని సంకల్పించామని అన్నారు. ఆ ఆశయ సాధనలో భాగమే ఈనాటి మా ప్రయత్నమని,రసాయనాలతో కూడిన వినాయక విగ్రహాల వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ మట్టి వినాయకుల ప్రాముఖ్యతను చాటి చెప్పడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. సిద్దిపేట వన్‌టౌన్ ఎస్ఐ మురళీధర్ , ట్రాఫిక్ ఎఎస్ఐ అశోక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు అందజేశారు. అనంతరం విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ అతిర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గంతో లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలి




**ప్రజాపక్షం/ సిద్ధిపేట :** సమయము వనరులు వృధా కాకుండా కేసులను లోక్ అదాలత్ ల ద్వారా పరిష్కరించుకోవచ్చని జిల్లా జడ్జి, న్యాయ సేవ సాధికార సంస్థ చైర్మన్ సుదర్శన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ సమయం, వనరులు వృధా కాకుండా సివిల్, క్రిమినల్ కేసులు ఏవైతే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చో అలాంటి కేసులను పరిష్కరించుకునేందుకు ఇరవార్గాలు ముందుకు రావాలని అన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడడం ద్వారా ఇరువర్గాల మధ్య ఉన్న సమస్యను సామరస్య పూర్వకంగా వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించుకోవడమే కాకుండా ఇరువర్గాల మధ్య సామరస్యం పెరుగుతుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసుల పరిష్కరించుకోవడమే కాకుండా ప్రభుత్వ సహకారం కూడా ఆయా వ్యక్తులకు అందిస్తుందని అన్నారు. దివ్యాంగుజన్ కౌశల్ వికాస్, దివ్యాంగ్జన్ రోజ్గార్ సేతు కార్యక్రమాలపై అవగాహన కల్పించి సంక్షేమశాఖ దివ్యాంగుల సంక్షేమం మరియు పింఛన్ కోసం ధరకాస్తులు స్వీకరణ కార్యక్రమాలు మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్ సేటి ద్వారా శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే వినూత్న కార్యక్రమం ఈ కార్యక్రమంలో తీసుకోవడం జరిగిందని అన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసమే మాతృదేవోభవ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** బావితరాలకు జన్మనిచ్చే తల్లులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఒక సదుద్దేశ్యంతోయ రాజన్నఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం అని నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం శివ్వంపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన సుమారు 125 మంది గర్భిణీలకు రాజిరెడ్డి తన సొంతంగా మాతృదేవోభవ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సమతుల్యత కోసం సరిపోను ఆహారం తీసుకోకపోవడంతో అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, మహిళలు ఎక్కువగా రక్తహీనత సమస్యలు, గర్భిణీలు ఎదురుకునే పౌష్టికాహార సమస్యలు అధిగమించాలనే ఉద్దేశ్యంతో న్యూట్రిషన్ కిట్లు అందించాలని నియోజకవర్గంలోని గర్భిణీలకు అనారోగ్య సమస్యలు రాకూడదని ఇలాంటి కిట్లు అందించాలనే ఆలోచన వచ్చిందని ఆయన తెలిపారు. చిన్నపిల్లలకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే మెరుగైన వైద్యసేవలు అవసరం ఉంటే తనను సంప్రదిస్తే అక్కడి డాక్టర్లతో మాట్లాడి తప్పకుండా సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం / మెదక్:** జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపియన్ డే కార్యక్రమంలో భాగంగా మెదక్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నేడు కుల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామం, పాపన్నపేట మండలంలోని లక్ష్మీ నగర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందిస్తున్న సేవలు, ఓటర్ల జాబితా పరిశీలన, ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న అభ్యంతరాలు,దరఖాస్తులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆయా గ్రామాల్లో మ్యాపింగ్ కాని కేసులు ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులను అధికారులు, సిబ్బందితో కలిసి ధృవీకరించారు. ఓటర్ల జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.ప్రత్యేక ఓటరు కంపియన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహాయాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## వినాయక చవితి వేడుకల్లో పోలీసుల కీలక సూచనలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని సీఐ వెంకటరాజు గౌడ్ సూచించారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని శుభం గార్డెన్స్ లో శనివారం ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో వినాయక విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే నిమజ్జనం సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు, భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ వినాయక చవితి వేడుకలను సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని అధికారులు కోరారు.

## అంగన్వాడీ కేంద్రానికి రైస్ కుక్కర్ వితరణ



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలం లోని ముప్పిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన ఎండీ సలీం శనివారం రైస్ కుక్కర్‌ను అందజేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం తయారు చేసేందుకు ఉపయోగపడేలా ఈ సామగ్రిని అందించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో వంటకు రైస్ కుక్కర్ అవసరాన్ని గుర్తించి సలీం స్వచ్ఛందంగా అందజేయడం పట్ల అంగన్వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ అనిత రైస్ కుక్కర్‌ను స్వీకరించి సలీంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన సేవను గ్రామంలో పలువురు అభినందించారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండల పరిధిలోని పరికిబండ మధిర గ్రామం తుపాకులపల్లి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది మాట్లాడుతూ, పశువులకు వ్యాధులు సోకిన తర్వాత చికిత్స చేయించడం కంటే ముందుగానే టీకాలు వేయించడం ద్వారా వాటిని నివారించవచ్చని తెలిపారు. రైతులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కుమ్మరి సంఘం జిల్లా కమిటీ రద్దు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట కుమ్మరి సంఘం జిల్లా కమిటీని సమావేశాన్ని శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అథితిగా రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై జిల్లా కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం ఈ నెల 20న నూతన జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు.అన్ని మండలాల నుండి ప్రతినిధులు అధజక సంఖ్యలో హాజరై కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ ధరిపల్లి చంద్రం, కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు రమన్ కోల్ వీరేశం, నాగపురి నగేష్, ప్రచార కార్యదర్శి వీరయ్య, మాజీ చైర్మెన్ ప్రభాకర్, రామచంద్రం, రమేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, భూమయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ యుగాన్ని తలపించిన కేసీఆర్ పరిపాలన



**ప్రజాపక్షం/గజ్వేల్ :** కెసిఆర్ పదేళ్ల పరిపాలన స్వర్ణ యుగాన్ని తలపింప చేసిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన పలువురు నేతలు శనివారం బిఆర్ఎస్ లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ సబ్బండ వర్గాలకు న్యాయం చేయగా, వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటు, రైతు బీమా, రైతుబంధు, పేద వర్గాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టుతో పాటు తాగునీరు, సాగునీటి సమస్య పరిష్కరించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి చేర్చగా, అవినీతి లేని పరిపాలన చేసినట్లు చెప్పారు.

## నోటిసుల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియను బీఎల్‌వోలు సమర్థవంతంగా నిర్వహించాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ మానకొండూర్ ఎలక్టోరల్ రిజాస్టేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి అదేశించారు. శనివారం మండల కేంద్రంతో పాటు తోటపల్లి, లక్ష్మీ పూర్ గ్రామాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహశీల్దార్ అయేష రఫత్, సిబ్బంది రమేష్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. వీరి వెంట సర్పంచ్‌లు బొల్లం శ్రీధర్, జుట్టు అశ్విని, ముక్కిస కవిత, బీఎల్‌వోలు హాజరయ్యారు.

# విద్య కేంద్రీకరణ విధానాల విడనాడాలి

## ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండేలా చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** రాష్ట్రంలో విద్యను కేంద్రీకృతం చేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విడనాడాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ(టిఎస్ఇసి) రాష్ట్ర నాయకులు మైస. శ్రీనివాసులు డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "తెలంగాణలో విద్యారంగ సంక్షోభం – సవాళ్లు – కర్తవ్యాలు" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి టిఎస్ఇసి జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మైస. శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలు కోరని కొత్త విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తూ విద్యను కేంద్రీకృతం చేయడం సరైన విధానం కాదన్నారు. ఇది ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాల ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలిప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే కనీస వసతులు కల్పించలేని పరిస్థితుల్లో, రకరకాల పేర్లతో భిన్నమైన పాఠశాలలను తీసుకురావడం కామన్ స్కూల్ విధానానికి వ్యతిరేకమని అన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనను మెరుగుపరచడానికి ప్రతి తరగతికి ఒక తరగతి గది, ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించకుండా ఎన్ని కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసినా ఆశించిన ఫలితాలు రావని అన్నారు."ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక వసతులు కల్పించకుండా కొత్త పాఠశాలల పేరుతో విద్యను కేంద్రీకృతం చేయడం ఎండమావిని చూసి నీరని భ్రమపడడమే" అని శ్రీనివాసులు వ్యాఖ్యానించారు.ప్రభుత్వ విద్య పరిరక్షణకు ప్రజా ఉద్యమం అవసరంతెలంగాణలో ప్రభుత్వ విద్యను కాపాడుకోవడానికి విస్తృతమైన ప్రజా ఉద్యమం అవసరమని ఆయన అన్నారు. ప్రతి రాజకీయ పార్టీ విద్యా పరిరక్షణ ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ విద్య అభివృద్ధి చెందాలంటే విద్యా ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం విధానాలను రూపొందించాలని అన్నారు.విద్యారంగంలో అంతరాలను తొలగించి అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాలంటే కామన్ స్కూల్ విధానమే సరైన పరిష్కారమని, అది బలమైన విద్యా ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందని మైస. శ్రీనివాసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఇసి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు కొత్తపల్లి రవి, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రాజు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ బందెల రాజు, పిడిఎస్‌యు నాయకులు బోనగిరి మధు, చైతన్య, మహేష్, ఎస్కే షబ్బీర్, టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సి. రామలింగారెడ్డి, టిపిటిఎఫ్ నాయకులు భీముడు, ప్రకాష్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కర్థలకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యం బాలేక బత్తుల ఆదిలక్ష్మి చనిపోగా ఆ గ్రామస్తులచే విషయం తెలుసు కున్న శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్ శుక్రవారం ఆదిలక్ష్మి దశదిన కర్మలకు విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికీ మనోధైర్యం ఇచ్చి వారికీ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సోయం ఈశ్వర్, పూజారి శ్రీనివాస్ కుదురుపాక చిట్టిబాబు ఆనందం గన్నుజు నవీన్ కుమార్ ఎండీ అఫ్జల్ పాషా పగిడిపల దామోదర్ గొప్ప చంద్రకాంత్b కొమరం పుల్లారావు రూప భద్రయ్య, పండ శ్రీను నవీన్ మీడియా ఇంచార్జి మునిగేల నరేష్ పాల్గొన్నారు.

## వ్యసనాలకు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్తు

**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** యువత మత్తు పదార్థాలు, సెల్‌ఫోన్ వ్యసనానికి దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రిటైర్డ్ అడిషనల్ ఎస్‌పి పులియాల రవికుమార్ సూచించారు. పట్టణంలోని సింగరేణి సంస్థ తిలక్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 11వ బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గంటల తరబడి సెల్‌ఫోన్లకే పరిమితమవడం వల్ల శారీరక శ్రమ తగ్గి ఏకాగ్రత, ఆరోగ్యం దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల బారిన పడితే యువత భవిష్యత్తు నాశనమవడంతో పాటు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని హెచ్చరించారు. ఖాళీ సమయాన్ని మైదానాల్లో గడపడం ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలకు పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ నుంచి జనార్ధన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకుడిగా జిల్లా డివైఎస్ఓ హనుమంతు వ్యవహరిస్తున్నారు.

# ఆర్ఎం గా...బస్ ప్రయాణం కొనసాగేదెలా...?

## ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకునేదెవరు..?



**ప్రజాపక్షం/వేలేరు :** ప్రజారవాణ వ్యవస్థపై ఆధారపడుతున్న ప్రయాణీకులకు నిత్యం ఎదురవుతున్న ఇబ్బందులు ప్రయాణీకులకు ప్రశ్నార్థకంగా మారింది.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం వలన బస్‌లో ప్రయాణీకులు నిండుగా ఉండడంవలన ఒక్కొక్కు ఒంటి కాలుపైనే సరిగా నిలుచోలేని పరిస్థితునెలకొంటుంది వేలేరు నుండి నారాయణగిరి గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా గుంతల మయంకాగా విద్యార్థులు,ఉద్యోగులు మహిళలు,వృద్దులు,వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.వేలేరు నుండి నారాయణగిరికి వెల్లే రహదారిలో అనునిత్యం వేల కొద్ది వాహణాలు టిప్పర్లు,లారీలు భారీ లోడులతో ప్రయాణం చేసినప్పటికీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న సంగతి సంబందితశాఖ అధికారులకు ప్రజాప్రథినిధులకు తెలిసినా పట్టించుకోకపోవడంలోని ఆంతర్యమేమిటని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు.ఈరెండు గ్రామాల మధ్యలో ఎన్నో మూలమలుపులు,వంకలు ఉన్నప్పటికీ వాహన దారులకు ప్రయాణం అనునిత్యం ప్రాణ సంకటంగా మారింది.కొద్ది పాటి వర్షానికే రోడ్డు గుంతలమయమై నీరు చేరడంతో వాహణ దారులకు గొయ్యి ఎదో దారి ఏదో తెలియక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని రాత్రి వేళల్లో ప్రయాణం నరకంగా ఉంటుందని ప్రయాణీకులు వాపోతున్నారు ఇకనైనా సంబందితశాఖ అధికారులు,లేక ఇరుగ్రామాల ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపి రోడ్డు మరమ్మతులు చేసి జరుగబోయే పెనుప్రమాదాలను అరికట్టాలని కోరుతున్నారు.

# బాధ్యతాయుతంగా పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు



**ప్రజాపక్షం/దండేపల్లి :** ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసి కష్టపడినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు, గౌరవం లభిస్తాయని దండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంగర్ష్ రాజేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అప్పాల మనోహర్‌ను శనివారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని, అప్పుడే సమాజంలో, తల్లిదండ్రుల్లో చెరగని స్థానం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రమోద్, రమేష్, లచ్చన్న, రామ్మోహన్ రావు, సత్యనారాయణ, తిరుపతి, రవీందర్, నరసింహులు, సృజన, ఫ్రాన్సిస్, వెంకటలక్ష్మి , రవి, సిఆర్పి నరసయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే వైద్య సేవలు

## డిజిఎం అశోక్ స్పష్టీకరణ

**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్ఎన్ఇ వైద్య సేవలను నిరంతరాయంగా పొందాలంటే లైఫ్ సర్టిఫికెట్‌ను వెంటనే ఆన్‌లైన్‌లో సమర్పించాలని మందమర్రి ఏరియా డిజిఎం సీహెచ్. అశోక్ సూచించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విశ్రాంత ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అయితే గత నవంబర్‌లో సర్టిఫికెట్ సమర్పించకపోవడంతో ఏరియా పరిధిలోని 1,057 మంది విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలకు దూరమయ్యారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించారా లేదా అనే విషయాన్ని వెంటనే సరిచూసుకోవాలని కోరారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు, సాంకేతిక సమస్యలతో ప్రక్రియ పూర్తి కాని వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు. సర్టిఫికెట్ సమర్పణ పూర్తయిన వెంటనే అర్హులైన వారికి వైద్య సేవలు పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. అంతరాయం లేకుండా వైద్య సేవలు పొందడానికి విశ్రాంత కార్మికులు వినియోగించుకోవాలని డిజిఎం సీహెచ్. అశోక్ విజ్ఞప్తి చేశారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ టౌన్ ఇంచార్జి ద్యావరశెట్టి రవికి మాతృవియోగం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆమ్ ఆద్మీ పార్టీ టౌన్ ఇంచార్జి ద్యావరశెట్టి రవి మాతృమూర్తి పరమపదించిన విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ సి.హెచ్. వినోద్, ట్రెజరర్ అబ్దుల్ సాధిక్,నియోజకవర్గ ఇంచార్జి మెరుగు రాజన్న, అధికార ప్రతినిధి వసంతరావు తదితర పార్టీ నాయకులు రవి నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అమ్మను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ,కష్ట స మయంలో కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ప్రస్థానం ప్రతి బిజెపి కార్యకర్తకు స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై ప్రజాసేవా ప్రస్థానం నుంచి భారత ప్రధానమంత్రిగా 25 ఏళ్లుగా నిరంతరం ప్రజాసేవ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సేవా ప్రస్థానం ప్రతి బిజేపి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని బిజేపి రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజకీయంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కార్యశాల కార్యక్రమం సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. బిజేపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేశ్, లింగంపల్లి శంకర్, కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ దశరథం రెడ్డి, మిసా సంజీవ్, ఉడుగుల యాదగిరి, రేగుల సంతోష్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునాతన వైద్య సేవల్లో మరూ మైలురాయి

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో మూడు క్లిష్టమైన కేసులకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ కే శ్రీధర్ వెల్లడించారు. శనివారం రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూమంథని మండలం గాజులపల్లికి చెందిన 75 ఏళ్ల వ్యక్తి ఎడమ మోకాలిలో తీవ్ర ఇన్ఫెక్షన్ తో నెల రోజులుగా బాధపడుతూ పలు ఆసుపత్రులు తిరిగినా తగ్గకపోవడంతో జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించగా వైద్యులు మోకాలిని తెరిచి చీమును తొలగించి చికిత్స అందించారని ,ఇన్ఫెక్షన్ పూర్తిగా తగ్గిన తర్వాత కుడి తొడ నుంచి చర్మం తీసి ఎడమ మోకాలికి చర్మ మార్పిడి విజయవంతంగా పూర్తి చేశారని,శివపల్లి గ్రామానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి జ్వరం, వాంతులు, కళ్ళు పచ్చబడటం,కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చారు. పరీక్షల్లో కాలేయంలో చీము ఉన్నట్లు గుర్తించారు. జిల్లా ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ సర్జరీలు,ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వంటి అధునాతన సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజీ మార్గమే రాజ మార్గం లోక్ అదాలత్ లతో సమన్యాయం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాజీ మార్గమే రాజ మార్గం అని,లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు.శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఇరువర్గాలు రాజీ మా ర్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీలు ఉండదని తెలిపారు.ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు,భూమి తగాదాలు,చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 1210 కేసులు పరిష్కారం అయ్యాయని కోర్టు అధికారులు తెలిపారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్,ఏజీపీ దూడం ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్ కోర్టు సిబ్బంది,పోలీస్ పాల్గొన్నారు.